


# ఈకాలం వార్త

THE HONEST TELUGU DAILY




ఆదివారం 19-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :171 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల



## 21 నౌకలను వెనక్కి పంపించాం: అమెరికా

హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పోర్టుల నుంచి నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధనం కొనసాగుతోంది. దిగ్బంధనం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 21 నౌకలను వెనక్కి పంపినట్లు తాజాగా అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. అది ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. అమెరికాకు చెందిన గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ యూఎస్ఎస్ మైఖేల్ మర్ఫీ అరేబియా సముద్రంలో చురుకుగా గస్తీ కాస్తోందని సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇరాన్ పోర్టుల్లోకి రావడానికి, బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోన్న నౌకలను తాము సమర్థవంతంగా అడ్డుకుంటున్నట్లు వెల్లడించింది. ఈకాలం హైదరాబాద్

## భారీ మూల్యం చెల్లించుకుంటారు



- మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.
- ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు.
- ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది.
- ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు.

మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శు క్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఈకాలం హైదరాబాద్

## అమెరికా యుద్ధ విమానాన్ని నడిపిన ఐఏఎఫ్ చీఫ్



## దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌పై ట్రంప్ ప్రశంసలు



లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జీత్ సింగ్ సంధూపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ట్రూత్ వేదికగా పోస్టు చేశారు. ఈకాలం హైదరాబాద్



## వరంగల్ ఎయిర్‌పోర్టుకు త్వరలో శంకుస్థాపన

వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకాలం హైదరాబాద్

## కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసింది



మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు.

## మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది

**1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు.**

ఈకాలం హైదరాబాద్



మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు.తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు.తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. “ కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది.



## ‘స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర’లో పాల్గొన్న మంత్రి సవిత

‘స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర’ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు.

## పోలండ్‌లో విశాఖ జిల్లా వాసి మృతి



పోలండ్‌లోని వార్సా నగరంలో మృతి చెందిన విశాఖ జిల్లా వాసి గోకేటి ప్రసాద్‌బాబు (45) మృతదేహాన్ని స్వదేశానికి రప్పించే ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది.



## ఏపీలో ఇకపై ‘ద్వితీయ ఇంటర్’కూ ఇంప్రూవ్‌మెంట్

## దక్షిణ భారత్, చిన్న రాష్ట్రాలకు విపక్షాలు అన్యాయం చేశాయి



అమరావతి: పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు.. దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేశాయని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. ఈకాలం హైదరాబాద్

## తేజస్వి సూర్య మాటలు పార్లమెంట్ రికార్డులో ఉండకూడదు

ఈకాలం హైదరాబాద్



హైదరాబాద్: డీలిమిటేషన్‌లో దక్షిణాదికి ఎన్డీఏ అన్యాయం చేసే ప్రయత్నం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను భాజపా ఎంపీ తేజస్వి సూర్య అవమానించారని అన్నారు. తెలంగాణను అవమానిస్తుంటే భాజపా ఎంపీలు నోరు మెదపలేదని ఆక్షేపించారు. తేజస్వి సూర్య మాటలు పార్లమెంట్ రికార్డులో ఉండకూడదని అన్నారు.

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు

ఈకాలం హైదరాబాద్



మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు.

# కేంద్రానిది నియంతృత్వ వైఖరి.. మహిళా బిల్లుపై బీజేపీ డ్రామాలు చేస్తుంది

**– దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తే ఊరుకోం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటు విమర్శలు**

ఈకాలం,
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ద్వయం రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడం ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని పేర్కొంటూ, ఇది కేంద్ర ప్రభుత్వ అహంకారానికి తగిన సమాధానమని అభివర్ణించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని ఆది




శ్రీనివాస్ మండిపడ్డారు. 2023లో ఆమోదం పొందిన బిల్లును 2024 ఎన్నికల్లో అమలు చేయకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు. రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)తో ముడిపెట్టడం మహిళల హక్కులను వాయిదా వేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లును విడిగా తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. జనాభా నియంత్రణలో ముందంజలో ఉన్న రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పోరాడుతారని తెలిపారు...తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఆగ్రహం "తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన తేజస్వి సూర్య వ్యాఖ్యలను కిషన్ రెడ్డి సమర్థించడం సిగ్గుచేటు. దీనిపై తెలంగాణ సమాజానికి ఆయన సమాధానం చెప్పాలి."కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, మహిళలను మరియు దక్షిణాది రాష్ట్రాలను మోసం చేసే ప్రయత్నాలకు తగిన సమయంలో ప్రజలే సమాధానం ఇస్తారని ఆయన హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని

**– కొమ్మెట రాజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు**



ముస్తాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల వారు రైతులు వరి ధాన్యాన్ని కోసుకొని తీసుకొచ్చి కొనుగోలు సెంటర్ల వద్ద పోసిన పట్టించుకోని అధికారులు .
గత ప్రభుత్వం బిఆర్ఎస్ పాలనలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతోని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు సెంటర్లను ముందుగానే అధికారులకు చెప్పి ప్రారంభించమని చెప్పేవాడు. రైతులకు కొనుగోలు సెంటర్ల వద్ద ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చేవాడు ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి రైతుల సమస్యలను గాలికి వదిలేసి వడ్ల కొనుగోలు సెంటర్లు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారు. అకాల వర్షాలు పడితే రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారని తెలియజేస్తున్నాము ఎండ తీవ్రత వల్ల రైతులకు వడదెబ్బ కలిగే అవకాశం ఉన్నందున వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు సెంటర్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకతపై బిజెపి నిరసన

**– రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**
**– మహిళల ఆత్మగౌరాన్ని దెబ్బతీసిన కాంగ్రెస్ పై విమర్శలు**
**– బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

ఈకాలం,
భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కోసం నరేంద్ర మోడీ గారి దీజీ ప్రభుత్వం నారి శక్తివంతం శక్తి వంద్దన్ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు ఆ బిల్లులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని రోడ్డుపై బైఠాయించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాన్ని వ్యతిరేకించడం అంటే మహిళల సాధికారతను అడ్డుకోవడమే. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం. మాటల్లో మహిళా సాధికారత అని చెప్పుకుంటూ, చేతల్లో మాత్రం వ్యతిరేకించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ బిల్లును అడ్డుకోవడం అంటే సమాజ ప్రగతిని అడ్డుకోవడమే. ఇప్పటికైనా విపక్షాలు తమ సంకుచిత రాజకీయాలను పక్కనబెట్టి, మహిళల హక్కులను గౌరవిస్తూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలి. లేకపోతే మహిళల తీర్పు ప్రజాస్వామ్యంలో వారికి తగిన సమాధానం చెబుతుంది. రానున్న రోజులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మాట అంటే మడమ తిప్పని నాయకుడు మహిళల బిల్లును రానున్న



రోజులలో ఆమోదం వరకు వదిలి పెట్టడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య పొన్నాలపల్లి సర్పంచ్ పొన్నాల మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున కోడె స్వప్న నాయకులు సీనియర్ నాయకుడు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ బండ దేవయ్య కృష్ణ కాంతి యాదవ్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ నవీన్ మధు నాయకుడు పాల్గొన్నారు

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శంకర జయంతి మహోత్సవాలు వైభవంగా ప్రారంభం...

ఈకాలం,



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శంకర జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించబడుతున్నాయి.
ఈ మహోత్సవాలు వైశాఖ శుద్ధ పాడ్యమి నుండి పంచమి వరకు ఐదు రోజులపాటు కొనసాగనున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు స్వస్తి పుణ్యాహవాచనం నిర్వహించబడింది. అనంతరం మూలమూర్తులైన లక్ష్మీ గణపతి స్వామివారికి అధర్వశీర్ష పఠనంతో ఐదు రోజులపాటు అభిషేకాలు జరుగనున్నాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించబడుతుంది. అలాగే రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి దేవాలయ అర్చకులు ఆంతరంగికంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా ఉపనిషత్ భాష్య పారాయణం, వేద పారాయణాలు, ఇతర విశిష్ట పారాయణాలు కూడా నిర్వహించబడుతున్నాయి. ప్రతిరోజూ సాయంకాలం శంకర విజయము పై ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
మహోత్సవాల చివరి రోజు అయిన పంచమి నాడు సాయంకాలం వేద సదస్సు నిర్వహించబడుతుంది. అలాగే వైశాఖ మాస విశిష్టతను పురస్కరించుకుని వసంతోత్సవ పూజలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా ముగించనున్నారు.
ఈ కార్యక్రమాలు రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా ఆలయ అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తున్నారు.

# మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకతపై నిరసనలు

**– రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**
**– బీజేపీ నేతల ఆగ్రహం...**
**– మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని కాంగ్రెస్‌పై విమర్శలు**

ఈకాలం,
పార్లమెంట్‌లో మహిళ రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వకపోవడంపై నిరసనగా బీజేపీ నాయకులు మండలంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్



కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ మహిళల భావాలను గుర్తించి, ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించడం ద్వారా మహిళల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి దారి తీసారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం మహిళల ఎదుగుదలను అడ్డుకునే విధంగా ఈ బిల్లును వ్యతిరేకించిందని, దీని ద్వారా దేశవ్యాప్తంగా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని విమర్శించారు. తదనంతరం మండల అధ్యక్షుడు సౌల క్రాంతి మాట్లాడుతూ... మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు స్కూటీలు, తులం బంగారం, ఆర్థిక సహాయం వంటి వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలు అబలలు కాదని, సభలలో సమాన హక్కులు పొందేలా చేయడం బీజేపీ లక్ష్యమని చెప్పారు. వంటింటికే పరిమితమైన మహిళలను చట్టసభల్లోకి తీసుకువచ్చి పురుషులతో సమాన గౌరవం కల్పించడం బీజేపీ ప్రభుత్వ కట్టుబాటు అని వివరించారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీకి తగదని, దేశ మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు.

# ఆంగ్లేయుల పై తిరగబడ్డ వీరుడు... తాంతియా తోపె

**– విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**



ఈకాలం,
భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో గొప్ప నాయకుడు, బ్రిటిష్ వారికి గెరిల్లా పద్ధతిలో ముచ్చెమటలు పట్టించిన తాంతియాతోపే 167వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో తాంతియాతోపే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత ప్రభావవంతమైన గొప్ప నాయకులలో తాంతియాతోపే ఒకరని, తాంతీయా తోపే అసలు పేరు రామచంద్ర పాండురంగ తోపేయని, ఆయన ఫిబ్రవరి 16, 1814 పూణేలో జన్మించారని, అధికారిక సైనిక శిక్షణ లేకపోయినా, 1857 తిరుగుబాటులో అత్యంత సమర్థవంతమైన జనరల్ గా నిరూపించుకున్నారని, మరాఠా పీష్వా నానా సాహెబ్ కు అత్యంత నమ్మకమైన అనుచరుడిగా, కాన్పూర్ లో బ్రిటిష్ వారిపై పోరాటంలో కీలకపాత్ర పోషించారని, బ్రిటిష్ సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టడంలో తాంతియా తోపే గిరిల్లా యుద్ధతంత్రంలో దిట్ట అని, చాలినంత సైన్యం లేకపోయినా చాకచక్యంగా పోరాడి బ్రిటిష్ వారిని బెంబేలెత్తిరించారని, ఝాన్సీ రాణి లక్ష్మీబాయితో కలిసి గ్వాలియర్ ను స్వాధీనం చేసుకోవడంలో మరియు బ్రిటిష్ వారిపై పోరాటంలో అద్భుతమైన ధైర్య సాహసాలను ప్రదర్శించారని, చివరి వరకు బ్రిటిష్ వారికి లొంగిపోకుండా మాతృభూమి స్వేచ్ఛ కోసం పోరాడి ఏప్రిల్ 18,1859న శివపురిలో బ్రిటిష్ వారిచే ఉరితీయబడ్డారని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్**

ఈకాలం,
ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల



ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

ఈకాలం,
హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం--2026 సందర్భంగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. దళిత, బహుజన ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, నాయకులు మేట్ట దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్, చందుర్తి మండల అధ్యక్షులు హాసినిపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నిరటి కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నే నాగేష్, భరత్ తదితరులు పాల్గొని నీరటి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.



# ప్రధాని మోదీ కుట్రలను తిప్పికొడదాం!

**– ఇందిరా పార్క్ వద్ద యూత్ కాంగ్రెస్ మహా ధర్నా**
**– హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు**

ఈకాలం,
అశ్వారావుపేట, :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ గర్జించింది. దేశ ప్రజల ఆవేదనను తెలియజేస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాదాస్పద ఇండో-యూఎస్ ట్రేడ్ డీల్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం వల్ల



భారత వ్యవసాయ మార్కెట్ కుప్పకూలుతుందని, విదేశీ సంస్థల ధాటికి స్థానిక పాడి పరిశ్రమ అస్తిత్వం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు తీవ్ర ఒత్తిడికి లోనై మూతపడే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. ప్రధాని మోదీ, ట్రంప్‌తో కుమ్మక్కై సుమారు 50 లక్షల కోట్ల రూపాయల ఒప్పందంతో దేశ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారన్నారు. 140 కోట్ల భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని విదేశీ సంస్థలకు అమ్మేయడం దారుణం. ఈ ఒప్పందాలన్నీ అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు మేలు చేయడానికే తప్ప, సామాన్య రైతులకు ఏమాత్రం ఉపయోగపడవు అని నాయకులు ధ్వజమెత్తారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం చెందిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని యూత్ కాంగ్రెస్ శ్రేణులు నినదించారు. రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, దమ్మపేట అధ్యక్షులు కాక రమేష్, చంద్రుగొండ అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, ములకలపల్లి అధ్యక్షులు కొడిమే వంశీ పాల్గొన్నారు. వీరితో పాటు వీర్రాజు, వెంకటేష్, జితేంద్ర, నాగ ప్రశాంత్, శివ, వెంకీ నాయుడు తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

# దోమకొండలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రూ.1 కోటి విరాళం భూమి పూజ నిర్వహణ..

ఈకాలం,
కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల అభివృద్ధికి ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ ముందుకు వచ్చారు. తన సొంత నిధుల నుండి రూ.1 కోటి వ్యయంతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నిధులతో పాఠశాలలో ఆధునిక సదుపాయాలతో కొత్త తరగతి గదులు నిర్మించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తామని విజయ్ కుమార్ తెలిపారు. తాను చదువుకున్న ఈ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులను తన తల్లిదండ్రులు పబ్బ రుక్కమ్మ – – బలరామయ్యల జ్ఞాపకార్థం చేపడుతున్నట్లు చెప్పారు. పాఠశాలలో ప్రస్తుతం గదుల కొరత తీవ్రంగా ఉందని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజయ్ కుమార్ తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. అలాగే, గ్రామ అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రవాస గ్రామస్థులను ఒకచోట చేర్చి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామంలోని పాఠశాలలు, కోట ప్రాంతం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాభివృద్ధికి కొత్త దిశగా నిలిచిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్, డి ఇ ఓ రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ ప్రవీణ్



కుమార్ , తాసిల్దార్ సుధాకర్ , ఎంఈఓ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులుు అభినందించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు

**– అమ్మ సేవా సదన్‌లో అన్నదాన కార్యక్రమం**
**– పాల్గొన్న జలగం యువసేన నాయకులు**

ఈకాలం,
అశ్వారావుపేట, : సత్తుపల్లి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం అశ్వారావుపేటలో జలగం యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా వృద్ధాశ్రమ ఆవరణలో నాయకులు కేక్ కట్ చేసి జలగం వెంకట్రావుకు జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. ఆశ్రమవాసులకు స్వయంగా భోజనాలు వడ్డించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జలగం వెంకట్రావు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జలగం యువసేన సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి మోహన్ రావు,వేముల ప్రకాష్, కొటారు చలపతిరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, పల్లపు శ్రీరామ్మూర్తి, ఆరేపల్లి కిరణ్ కుమార్ గౌడ్, భూక్య శ్రీను, వేముల పండు, నారాయణ, ప్రసాదు, బండి రామకృష్ణ, నాయుడు శ్రీను మరియు జలగం యువసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అనూహ్య స్పందన

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**

ఈకాలం,
భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆవరణలో కెరీర్ డెవలప్మెంట్ మరియు ప్లేస్మెంట్ సెల్ కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు భద్రాచలం పరిసర ప్రాంతాల నుండి 248 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, ప్లేస్మెంట్ సెల్ఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాగసమ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియలో ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. పలు దఫాలుగా జరిగిన ఇంటర్వ్యూల అనంతరం మొత్తం 55 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని, శ్రీ విజయ బయోఫెర్టిలైజర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, మేనేజ్మెంట్ విభాగాల్లో ప్రతిభ కనపరిచిన 30 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారని అన్నారు. శ్రీ అక్షయ హెచ్ఆర్ సర్వీసెస్ బ్యాంకింగ్, ఫ్రంట్ ఆఫీస్ మరియు టెక్నికల్ విభాగాల్లో 25 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపికైన అభ్యర్థులకు పలు సూచనలు ఇస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి జాబ్ మేళాలు ఒక చక్కని వేదికని, ఎంపికైన అభ్యర్థులు క్రమశిక్షణతో పనిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కోఆర్డినేటర్ డాక్టర్ రాగస్వామి మాట్లాడుతూ



భవిష్యత్తులో మరెన్నో ప్రతిష్టాత్మక కంపెనీలతో ఇలాంటి డ్రైవ్ లు నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా కెమిస్ట్రీ విభాగాధిపతి హిమజ జాబులో సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ప్లేస్మెంట్ సెల్ ప్రతినిధులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం..

ఈకాలం,
బీర్కూర్ మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దర్మతేజ, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల మేడం,సి.డి.పి.ఓ. సౌభాగ్య మేడం, సూపర్వైజర్ సుమలత మేడం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష్, చైల్డ్ ప్రొటెక్షన్ సోషల్ వర్కర్ స్రవంతి, వార్డ్ మెంబర్ మెంటే సౌందర్య మధు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, అమ్మమ్మలు-తాతలు చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 0--6 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే జంక్ ఫుడ్స్ వల్ల కలిగే హానులు, చిన్నపిల్లల వివాహాలు (చైల్డ్ మ్యారేజ్) నివారణపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం పోషకాహారం తప్పనిసరిగా అందించాలని తల్లిదండ్రులకు సూచించారు.



# పిట్లం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి. ఆంజనేయులు..

ఈకాలం,
కామారెడ్డి జిల్లా పిట్లం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి. ఆంజనేయులును జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు.



గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల ప్రశంసలు పొందిన ఆంజనేయులు బదిలీపై పిట్లం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేసినట్లు జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ తెలిపారు. పిట్లం మండల ప్రజలకు సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఎస్సై బి. ఆంజనేయులు పేర్కొన్నారు.

# సౌత్ క్యాంపస్‌లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నిరసన కార్యక్రమం..

ఈకాలం,
తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ పిలుపు మేరకు ఈరోజు సౌత్ క్యాంపస్‌లో మధ్యాహ్నం లంచ్ విరామం అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సిబ్బంది మాట్లాడుతూ, తమకు పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.




అలాగే సుప్రీంకోర్టు ప్రకటించిన "సమాన పనికి సమాన వేతనం" విధానాన్ని అమలు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇకపోతే ఏజెన్సీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మే 25న నిర్వహించనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రంలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి తప్పకుండా పాల్గొనాలని సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ సిబ్బంది శ్రీకాంత్, శ్రీమాన్, నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్, రజిత, హారిక తదితరులు పాల్గొన్నారు.

# మా పిల్లల భవిష్యత్తు కోసం మమ్మల్ని పంపించండి.... ఆదివాసులు

**తరలింపును అడ్డుకునే వారికి గుణపాఠం చెప్పదని ఆదివాసీలు హెచ్చరిక**

ఈకాలం,
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వులోని వటవర్లపల్లి, సార్లపల్లి కుడిచింత బైలు మరో రెండు చెంచు పెంటలకు చెందిన ఆదివాసులు పునరావాసం కోరుతూ మైదాన ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. నల్లమల్ల అడవిలో జంతువులతో సహవాసం చేస్తూ మేము ఉండలేమని అంతేకాకుండా పట్టణాల్లో ఉంటేనే తమ పిల్లలు ఉన్న చదువులు చదివి మంచి ఉద్యోగస్తులు అవుతారని ఆకాంక్షించారు. తమ తరలింపును అడ్డుకునే వారికి తగిన గుణపాఠం చెబుతామని ఆదివాసులు హెచ్చరించారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అడవిని వదిలి పట్టణ ప్రాంతాలకు వెళ్తామని ప్రభుత్వాన్ని కోరారు. మమ్మల్ని బలవంతంగా మైదాన ప్రాంతాలకు తరలించేందుకు ఒత్తిడి చేస్తున్నారని తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మవద్దని ఆదివాసులు తెలిపారు. ఈ క్రమంలోనే స్వచ్ఛందంగా అడవిని వీడే వారికి పునరావాసం కల్పిస్తామని అటవీశాఖ అధికారులు కూడా వెల్లడించారు.





# శిథిలావస్థకు చేరిన అచ్చంపేట మండల రెవెన్యూ కార్యాలయం

**పట్టించుకోని అధికారులు.... భయాందోళనకు గురవుతున్న స్థానికులు**



ఈకాలం,
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. మండల రెవెన్యూ కార్యాలయ భవనం పైకప్పు పెచ్చులు ఊడి కింద పడిపోతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు నెలల్లో వర్షాకాలం రాబోతుంది కాబట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుగానే భవన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు, ప్రజాప్రతినిధులు అధికారులపై మండిపడుతున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి వెంటనే భవన మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## బాణాలలో అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపిఓ

- తన ప్రమేయం లేకుండా జరిగిందంటున్న అంగన్వాడి టీచర్



ఈకాలం,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం బాణాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని (1)ఈరోజు ఉదయం బల్మూరు మండల సిడిపిఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా అంగన్వాడి కేంద్రంలోని గుడ్లు మరియు పాల డబ్బాలు అదేవిధంగా బియ్యం అన్ని సరుకుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి అన్ని సరియైన విధంగా ఉన్నాయని తేల్చడం జరిగింది. నిన్న అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన పాల డబ్బాలు విలేకరులు పట్టుకోవడం జరిగింది. అవి కాల పరిమితి దాటి దుర్వాసన రావడంతో డబ్బాలను తిరిగి ఐసిడిఎస్ ఆఫీస్ వారికి అప్పజెప్పడానికి వచ్చే తరుణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ తరుణంలో తన తప్పేమీ లేదంటూ అంగన్వాడీ టీచర్ విన్నవించుకున్నారు. అంగన్వాడికి వచ్చేటటువంటి బాలింతలు మరియు విద్యార్థులు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందని అంగన్వాడి టీచర్ పద్మలతను కొనియాడారు. తన ప్రమేయం లేకుండా జరిగిన తప్పుకు ఉపయోగించడం సరైనది కాదని గ్రామ సర్పంచ్ దేశ్యా నాయక్ అధికారులను కోరారు.

## కాంగ్రెస్ అసలు రంగు బయటపడింది మహిళల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్

- వేల్పుల రాజ్ కుమార్ ఫైర్



ఈకాలం,
దామెర మండల బిజెపి అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహిళ సాధికారత పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అసలు వైఖరి పార్లమెంట్‌లో బయటపడిందని అన్నారు. 33% మహిళల రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకత మహిళల రాజకీయ హక్కులను అణగదొక్కే ప్రయత్నం దశాబ్దాలుగా మోసం--నేడు ద్వంద్వ వైఖరి బహిర్గతం ప్రభుత్వం సీట్ల పెంపు, పునర్విభజన అంశాలను ముందుకు తెచ్చినా,కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరితో మహిళ సాధికారతను అడ్డుకుంటోందని విమర్శించారు. మహిళలను ఓటు బ్యాంక్‌గా చూసే రాజకీయాలకు చెక్ పెట్టాలి దేశ మహిళలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి,ఈ సందర్భంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మహిళ సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

## మోడీ జీ కో హటావో కిసానో కో బచావో నినాదాలతో కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష



ఈకాలం,
మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అజ్మీర సురేష్ ఆధ్వర్యంలో, కార్వాన్ నియోజకవర్గంలోని భాపు ఘాట్ వద్ద గత 10 రోజులుగా కొనసాగుతున్న కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ , యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ ఉదయ్ భాను ఛిబ్ , రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ కె.ఆర్ భవ్య , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి, పాల్గొని దీక్షకు మద్దతు ప్రకటించారు. అలాగే రాష్ట్ర సెక్రటరీ మరియు మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీ భూక్య వెంకటేష్ , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ , దంతాలపల్లి మండల అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మరిపెడ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ , నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్ , నర్సింహులపేట మండల ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ రజక , కురవి మండల ఉపాధ్యక్షులు శ్రీధర్ గౌడ్ . యువజన నాయకుడు అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీని కలిసిన సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు





ఈకాలం, ఆదిలాబాద్
ఆదిలాబాద్ సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు అదనపు ఎస్పీ మౌనిక ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి తమ సమితి ఆధ్వర్యంలో చేపట్టే వివిధ హిందూ ధార్మిక కార్యక్రమాలను ఏఎస్పీ కి వివరించారు. ఈ సందర్భంగా హిందుత్వాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై ఆమె అభినందించారు. సమితి సభ్యులు కందుల రవీందర్, సామలపెల్లి నరసింహులు, వద్నాల కిషన్, ఉరాడే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



### ఆర్టిఏ అధికారులకు సన్మానం...

ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మోటార్ వెహికిల్స్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బెంగళూరు తరపున ప్రకటించిన జాతీయ రోడ్డు భద్రత ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న ఆదిలాబాద్ అధికారులను మోటార్ వెహికల్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు ఆదిలాబాద్ డి టి ఓ శ్రీనివాస్, ఏ ఎం వి ఐ హరేంద్ర కుమార్ లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సభ్యులు ప్రమోద్ కుమార్ కత్రి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ వీక్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి: సీఎస్ రామకృష్ణ..

ఈకాలం,
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న “వెల్ఫేర్ వీక్” కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ సూచించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని అన్ని వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌లలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ ఏడు రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో ముఖ్యంగా కిచెన్, శానిటేషన్ సదుపాయాల మెరుగుదల, హాస్టల్



విద్యార్థుల కోసం టాలెంట్ ఫెస్ట్ నిర్వహణ, అవసరమైన మైనర్ రిపేర్స్ చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్ మీటింగ్స్ నిర్వహించి విద్యార్థుల అభివృద్ధిపై చర్చించాలని సూచించారు. విద్యార్థుల నైపుణ్యాల పెంపుకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, సమ్మర్ క్యాంపులు, స్పోర్ట్స్, గేమ్స్, ఆర్ట్ & క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే “బడి బాట” కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెల్ఫేర్ వీక్ సందర్భంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదల, శ్రేయస్సు లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు విక్టర్, మేడం మోహన్, ఆర్డీఓలు ఎన్.వి. గిరి, ప్రభాకర్, వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు జయప్రదం చేయండి

ఈకాలం,
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ అన్నారు, రైతాంగం సమస్యలపై నిరంతరం పోరాడుతూ వ్యవసాయ రంగాన్ని రక్షించటనికి కృషి చేస్తున్న అఖిల భారత కిషన్ సభ అనుబంధంగా తెలంగాణ రైతు సంఘం పని చేస్తుందని, అన్నారు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభలు ఏప్రిల్ 23 -24 -25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్నాయి ఈ మహాసభ జయప్రదం చేయాలని విజయవంతం చేయాల్సిన అవసరం రైతంగం పై ఉందని, ఈ మహాసభలకు రైతులు వ్యాపారస్తులు అందరూ హార్దిక, ఆర్థికం సహకారాన్ని అందించాలని కోరారు,అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతంగానికి మద్దతుగా పోరాడుతున్నది వ్యవసాయాన్ని కార్పొరేట్లకు ఓప్పు చెప్పాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం, విధానాలని ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షించటం కోసం ఢిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతంగాన్ని సమీకరించి పోరాడి విజయం సాధించింది కానీ ప్రభుత్వం తాత్కాలికం గా వెనుక్కు తగ్గిన రైతంగానికి ప్రమాదం పొంచే ఉన్నది, దేశంలో రైతంగం ప్రధానంగా సామినాద్ కమిషన్ సిఫార్సులు ప్రకారం మద్దతు ధర పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసాం ఈ



కార్యక్రమంలో అబిదా అధ్యక్షతన జరిగింది, పాండవుల రామనాథం, బయ్యా రాము, గుంటక కృష్ణ, కనకం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## దోమకొండలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు రూ.1 కోటి విరాళం భూమి పూజ నిర్వహణ

ఈకాలం,
దోమకొండ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల అభివృద్ధికి ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ ముందుకు వచ్చారు. తన సొంత నిధుల నుండి రూ.1 కోటి వ్యయంతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



ఈ నిధులతో పాఠశాలలో ఆధునిక సదుపాయాలతో కొత్త తరగతి గదులు నిర్మించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తామని విజయ్ కుమార్ తెలిపారు. తాను చదువుకున్న ఈ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులను తన తల్లిదండ్రులు పబ్బ రుక్కమ్మ -- బలరామయ్యల జ్ఞాపకార్థం చేపడుతున్నట్లు చెప్పారు. పాఠశాలలో ప్రస్తుతం గదుల కొరత తీవ్రంగా ఉందని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజయ్ కుమార్ తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. అలాగే, గ్రామ అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రవాస గ్రామస్థులను ఒకచోట చేర్చి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామంలోని పాఠశాలలు, కోట ప్రాంతం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాభివృద్ధికి కొత్త దిశగా నిలిచిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్, డి ఇ ఓ రాజు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ ప్రవీణ్ కుమార్ , తాసిల్దార్ సుధాకర్ , ఎంఈఓ విజయ్ కుమార్ ,ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులుు అభినందించారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149